# ఎస్.ఐ. ప్రిపరేషన్ ప్లాన్

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(ఎస్.ఐ.).. సమాజంలో అందరికీ రక్షణ కల్పించే గౌరవమైన కొలువు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం కీలక పాత్ర పోషిస్తూ సమాజ శ్రేయస్సులో పాలుపంచుకునేలా చేసే ఉద్యోగం. దీనికోసం లక్షల మంది పోటీపడతారనేది నిస్సందేహం. ఈ పరీక్ష ఫిజికల్ టెస్ట్, రాత పరీక్ష.. అనే రెండంచెలుగా ఉంటుంది. శారీరకంగా దృఢంగా ఉండి, ఓర్పు, సహనం కలిగి సాధన చేస్తేనే ఫిజికల్ టెస్ట్ నెగ్గుకురాగలరు. వివేచన సామర్థ్యం, సమయస్ఫూర్తి, మూస ధోరణిలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేస్తే రాత పరీక్షలో విజయం సులభమే. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉండేలా ముందు నుంచే ప్రిపరేషన్ కొనసాగించాలి. ఈ సమయంలో.. అనుసరించాల్సిన వ్యూహాలు.. సిలబస్, పరీక్షా విధానం తదితర అంశాలపై ఫోకస్...

సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్.ఐ.) రిక్రూట్మెంట్ కోసం నిర్వహించే రాత పరీక్ష డిస్క్రిప్టివ్, ఆబ్జెక్టివ్ కలయికగా ఉంటుంది. మొత్తం నాలుగు పేపర్లలో రాత పరీక్ష జరుగుతుంది. మొత్తం మార్కులు 600

| పేపర్ | మార్కులు | టైమ్ |
|---|---|---|
| పేపర్-1 ఇంగ్లిష్ | 100 | 3 గంటలు |
| పేపర్-2 తెలుగు | 100 | 3 గంటలు |
| పేపర్-3 మెంటల్ ఎబిలిటీ | 200 | 3 గంటలు |
| పేపర్-4 జనరల్ స్టడీస్ | 200 | 3 గంటలు |

పేపర్-1, 2 (ఇంగ్లిష్, తెలుగు)లు కేవలం అర్హత(క్వాలిఫయింగ్) కోసమే నిర్దేశించినవి. వీటిల్లో సాధించిన మార్కులను ర్యాంకుల కేటాయింపులో పరిగణించరు. కానీ ఈ రెండు పేపర్లలో కచ్చితంగా నలభై చొప్పున మార్కులు సాధిస్తేనే పేపర్-3,4 లను మూల్యాంకనం చేస్తారు.

## విభాగాల వారీగా ప్లాన్

**ఇంగ్లిష్ (పేపర్-1):** ఈ విభాగంలో ఆంగ్ల భాషపై అభ్యర్థి అవగాహనను పరీక్షిస్తారు. మొత్తం 100 మార్కులకు ఉండే ఈ పేపర్లో డిస్క్రిప్టివ్ విధానంలో సమాధానాలు రాయాలి. యూసేజ్, రైటింగ్ తదితర స్కిల్స్ను పరీక్షించే విధంగా బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో ప్రశ్నలు ఎదురవుతాయి. లెటర్ రైటింగ్, పేరాగ్రాఫ్ రైటింగ్, రిపోర్ట్ రైటింగ్, కాంప్రెహెన్షన్, ఎస్సే రైటింగ్, ప్రెసిస్ రైటింగ్, ట్రాన్స్లేషన్ (ఇంగ్లిష్ టు తెలుగు) విభాగాలకు సంబంధించి పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా మొత్తం 7 ప్రశ్నలు ఇస్తారు. లెటర్ రైటింగ్లో వాక్య నిర్మాణంలో ఫుల్స్టాప్లు, కామాలు, తదితర పంక్చుయేషన్ మార్క్స్.. క్యాపిటల్-స్మాల్ లెటర్స్ వంటి ప్రాథమిక అంశాలపై దృష్టి సారించాలి. రిపోర్ట్ రైటింగ్లో నిర్దేశిత అంశంపై నివేదికను ప్రెజెంట్ చేయాలి. సూటిగా, స్పష్టంగా క్లుప్తంగా ఉండేలా గరిష్టంగా 500 పదాలకు

మించకుండా రిపోర్ట్ ఉండేలా చూడాలి. పేరాగ్రాఫ్‌లో ఒక వాక్యం లేదా సామెత ఇచ్చి విస్తరించమని అడగవచ్చు. ఒక్కోసారి కొన్ని పదాలను ఉపయోగించి సన్నివేశంగా మలచమనే అవకాశం కూడా ఉంది. కొన్ని సామెతలను, సన్నివేశాలను ముందుగానే ఊహించుకుని ప్రాక్టీస్ చేయాలి. ఎస్సే రైటింగ్‌లో ఇచ్చిన మూడు ప్రశ్నల్లోంచి ఒక దానికి సమాధానం రాయాలి. ప్రస్తుతం చోటు చేసుకుంటున్న పరిణామాలు, సమకాలీన అంశాలతోపాటు కొన్ని ప్రామాణిక విషయాలపై ప్రశ్నలుంటాయి. ఇందుకోసం ప్రతి రోజు వివిధ తెలుగు, ఇంగ్లిష్ దిన పత్రికలను చదవాలి. ట్రాన్స్‌లేషన్‌లో ఇచ్చిన వ్యాసాన్ని ఇంగ్లిష్ నుంచి తెలుగులోకి అనువదించాలి. ప్రెసిస్ రైటింగ్‌లో ఇచ్చిన వ్యాసాన్ని సంక్షిప్తం చేస్తూ సరిపడ శీర్షికను కూడా సూచించాలి. కాంప్రెహెన్షన్‌లో ఒక ప్యాసేజ్, దానికి సంబంధించి కొన్ని ప్రశ్నలు అడుగుతారు. ఈ విభాగంలో మంచి మార్కుల కోసం మార్కెట్లో లభించే ఏదైనా ప్రామాణిక ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాన్ని చదవడం మంచిది. వొకాబ్యులరీని మెరుగుపర్చుకుంటూ, తప్పులు లేకుండా రాయగలిగే నైపుణ్యాన్ని పెంచుకోవాలి. జనరల్ ఎస్సే కోసం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి టాపిక్స్, సమకాలీన అంశాలను వార్తాపత్రికలు, కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ నుంచి సేకరించి చదివితే సరిపోతుంది.

### తెలుగు (పేపర్-2):

ఈ విభాగంలో అభ్యర్థికి తెలుగు భాషపై అవగాహనను పరీక్షిస్తారు. మొత్తం 100 మార్కులకు ఉండే ఈ పేపర్‌లో ఇంగ్లిష్ పేపర్ మాదిరిగానే లెటర్ రైటింగ్, పేరాగ్రాఫ్ రైటింగ్, రిపోర్ట్ రైటింగ్, కాంప్రెహెన్షన్, ఎస్సే రైటింగ్, ప్రెసిస్ రైటింగ్, ట్రాన్స్‌లేషన్ (తెలుగు టు ఇంగ్లిష్) విభాగాలకు సంబంధించి పరిజ్ఞానాన్ని పరీక్షించే విధంగా మొత్తం 7 ప్రశ్నలు ఇస్తారు. వ్యాసరూప పద్ధతిలో సమాధానాలు రాయాలి. బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో ప్రశ్నలు ఎదురవుతాయి. అభ్యర్థులు తెలుగు భాషకు సంబంధించి వాక్య నిర్మాణం, సందర్భానుసారం వినియోగించే ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, ప్రావెర్బ్స్ తదితర అంశాలపై పట్టు సాధించాలి. ఈ విభాగాలకు సంబంధించి మార్కెట్‌లో లభించే ప్రామాణిక పుస్తకాలను అధ్యయనం చేయాలి.

### మెంటల్ ఎబిలిటీ (పేపర్-3):

ఇటీవల జరిగిన ఎస్.ఐ. రాత పరీక్షను గమనిస్తే పేపర్-3 మెంటల్ ఎబిలిటీ విభాగం కీలకంగా మారింది. ఇందులో అర్థమెటిక్, రీజనింగ్ రెండు విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. ఆబ్జెక్టివ్ విధానంలో ఉండే ఈ విభాగంలో 200 ప్రశ్నలకు 180 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. ప్రశ్నల డివిజన్‌ను పరిశీలిస్తే.. గతేడాది రీజనింగ్ నుంచి దాదాపు 106 ప్రశ్నలు ఇచ్చారు. నాన్ మ్యాథ్స్ అభ్యర్థులు కూడా సాధించే విధంగా ప్రశ్నలు ఉంటాయి.

అర్థమెటిక్ విభాగం అభ్యర్థిలోని కచ్చితత్వం, వేగాన్ని పరీక్షించేందుకు ఉద్దేశించింది. ఇందులో సంఖ్యామానం, వడ్డీ-చక్రవడ్డీ, నిష్పత్తి-అనుపాతం, శాతం, కాలం-పని, పని-వేతనం, గడియారం-క్యాలెండర్, వయసు, భాగస్వామ్యం, ఘాతాంకాలు, వర్గమూలాలు, భిన్నాలు, సరాసరి, క్షేత్ర గణితం, సంభావ్యత, రైళ్లు, దత్తాంశాల వివరణ వంటి అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నల క్లిష్టత పదో

తరగతి స్థాయిలో ఉంటుంది. గతేడాది నిర్వహించిన పరీక్షలో అత్యధికంగా ప్రశ్నలు.. క్షేత్ర గణితం (18), జనరల్ మ్యాథ్స్ (12), సంఖ్యా వ్యవస్థ (11 ) విభాగాల నుంచి వచ్చాయి. గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే.. ప్రతిసారి పదో తరగతి స్థాయి మ్యాథమెటిక్స్ పుస్తకాల్లోంచి తప్పనిసరిగా ప్రశ్నలు ఉంటున్నాయని చెప్పొచ్చు. ఈ పేపర్‌లో సమాధానం ఇవ్వడానికి ప్రతి ప్రశ్నకు 40 నుంచి 45 సెకన్ల వ్యవధి ఉంటుంది. అంటే టైం మేనేజ్‌మెంట్ ఇక్కడ కీలకం. కాబట్టి ప్రాక్టీస్‌కు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. విభాగాల వారీగా సమయం నిర్దేశించుకుని మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. ఈ విధంగా చేయడం వల్ల నిర్ణీత సమయంలో సమస్యని పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. సిలబస్‌ను దృష్టిలో ఉంచుకొని 7, 8, 9, 10 తరగతుల గణిత పుస్తకాల్లోని ఆయా చాప్టర్లలో ముఖ్యమైన ప్రాబ్లమ్స్‌ను సాధన చేయాలి.

**Reference Books:**

- Quantitative Aptitude-RS Agarwal (S. Chand Publication)
- Objective Arithmetic-Dinesh Kattar (Pearson Publication)
- Quicker Maths-Tyra & Kundan (Magical Series)
- Quantitative Aptitude-Abhijit Guha (Tata Mc Graw Hill Publication)
- General Maths-7,8,9,10పాఠశాల గణితపుస్తకాలు

రీజనింగ్ విభాగం అభ్యర్థిలోని తార్కిక విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించడానికి ఉద్దేశించింది. ఇందులో సంఖ్యా శ్రేణి, కోడింగ్-డీకోడింగ్, అక్షర క్రమం, పోలికలు, రక్త సంబంధాలు, దిశాత్మక పరీక్ష, కంపారిజన్ టెస్ట్, సీటింగ్ అరేంజ్‌మెంట్, ప్రాబ్లమ్ సాల్వింగ్, అనలిటికల్ రీజనింగ్, అసెర్షన్-రీజన్, సిచ్యువేషన్ రియాక్షన్, డేటా సఫీషియన్సీ, వెన్ డయాగ్రమ్స్, నిర్ణాయాత్మక సామర్థ్యం, శ్రేణులు, తార్కిక వ్యవకలనం తదితర అంశాలపై ప్రశ్నలు వస్తాయి. గతేడాది నిర్వహించిన పరీక్షలో అత్యధికంగా ప్రశ్నలు.. పోలిక (15), మిస్సింగ్ నెంబర్ (8), సంఖ్యా శ్రేణి (6), రక్త సంబంధాలు-ప్రాబ్లమ్ సాల్వింగ్-అనలిటికల్ రీజనింగ్ (5 చొప్పున) విభాగాల నుంచి వచ్చాయి. ఇందులో జవాబులన్నీ దాదాపు ఒకే రకంగా ఉండి, సందిగ్ధంలో పడేస్తాయి. కాబట్టి ఆయా సబ్జెక్టుల్లో అంశాలను క్రమ పద్ధతిలో క్షుణ్నంగా చదివి అవగాహన పెంచుకోవాలి. సులభంగా జ్ఞాపకం ఉంచుకోవడానికి అభ్యర్థులు తమకు అనుకూలమైన పద్ధతిని ఎంచుకోవాలి. గత ప్రశ్నపత్రాలు, ప్రాక్టీస్ టెస్ట్‌లను రాసి విశ్లేషణ చేసుకోవాలి.

**Reference Books:**

- Verbal & NonVerbal Reasoning-RS Agarwal (S. Chand Publication)
- Test of Reasoning- Edgar Thorpe (Mc Graw Hill Publication)
- Verbal Reasoning -Sijju&Swamulu (Arihant Publication)
- Analytical Reasoning-Pandey & Sha

SAKSHI

## జనరల్ స్టడీస్ (పేపర్–4):

ఈ పేపర్ సిలబస్ గ్రూప్–1 స్థాయిలో ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు తదనుగుణంగా ప్రిపేర్ కావాలి. ఆబ్జెక్టివ్ విధానంలో ఉండే ఈ విభాగంలో 200 ప్రశ్నలకు 180 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. ఇందులో కరెంట్ ఈవెంట్స్, జనరల్ సైన్స్, జాగ్రఫీ (ఇండియా–వరల్డ్), హిస్టరీ ఆఫ్ ఇండియా, ఇండియన్ పాలిటీ–ఎకానమీ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. గతేడాది పరీక్షలో జీకే–కరెంట్ అఫైర్స్ నుంచి 43 ప్రశ్నలు, ఇండియన్ హిస్టరీ నుంచి 46 ప్రశ్నలు, జాగ్రఫీ నుంచి 39 ప్రశ్నలు, జనరల్ సైన్స్ నుంచి 40 ప్రశ్నలు, ఇండియన్ పాలిటీ నుంచి 28 ప్రశ్నలు, ఇండియన్ ఎకానమీ నుంచి 4 ప్రశ్నలు వచ్చాయి.

## కరెంట్ ఈవెంట్స్:

ఇందులో గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే పరీక్ష తేదీ నాటికి కనీసం 9 నెలల ముందు నుంచి జరిగిన ప్రధానమైన జాతీయ, అంతర్జాతీయ సంఘటనలపై ప్రశ్నలు వస్తున్నాయి. ఈ క్రమంలో వార్తల్లో వ్యక్తులు, ముఖ్య నియామకాలు, అవార్డులు, వార్తల్లో ప్రదేశాలు, వివిధ సమావేశాలు, ఎన్నికలు, క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్–పథకాలు తదితర అంశాలపై దృష్టి సారించాలి. అంశాలు, ఆర్థిక సర్వేలు, జనాభా గణాంకాలు తదితర అంశాలను గుర్తుంచుకోవాలి.

**రిఫరెన్స్ బుక్స్:** తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో రెండు ప్రముఖ దినపత్రికలు; మనోరమ ఇయర్‌బుక్; ప్రముఖ ప్రచురణ సంస్థలు ప్రచురించే మ్యాగజైన్లు (ఇండియాటుడే, ఫ్రంట్ లైన్ వంటివి). వీటిలోని అంశాలను నోట్స్ రూపంలో రాసుకుని ప్రిపరేషన్ సాగించడం లాభిస్తుంది.

## జనరల్ సైన్స్:

ఇందులో ప్రధానంగా నిత్యజీవితానికి అవసరమైన విజ్ఞాన విషయాలపై ప్రశ్నలు వస్తున్నాయని తెలుస్తోంది. ఇందుకోసం ధ్వని, కాంతి, విద్యుత్, అయస్కాంతం, రేడియోధార్మికత, లేజర్ కిరణాలు, ఎలక్ట్రానిక్స్, నిత్య జీవితంలో ఉపయోగపడే రసాయనాలు, మానవ శరీర నిర్మాణం–కార్యకలాపాలు, వ్యాధులు, విటమిన్లు, ఎంజైములు, రక్తవర్గాలు, మొక్కల జాతులు, పెరుగుదల, నియంత్రించే పదార్థాలు, ప్రత్యుత్పత్తి, శ్వాసక్రియ, ఆల్కలాయిడ్స్ మొదలైన అంశాలపై దృష్టి సారించాలి. 1947 నుంచి నేటి వరకు దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధితోపాటు సమకాలీన అంశాలు.. స్టెమ్ సెల్స్ క్లోనింగ్, జెనెటిక్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, ఉపగ్రహాలు (INSAT, IRS), భారత రక్షణ వ్యవస్థ, క్షిపణులు (అగ్ని–2 మొదలైనవి), అణ్వస్త్ర కార్యక్రమ విధానాలు, ఇతర గ్రహాలపై జరుపుతున్న పరిశోధనలపై ఎక్కువ ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

**రిఫరెన్స్ బుక్స్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 8, 9, 10 తరగతి సైన్స్ పుస్తకాలు; ఎన్‌సీఈఆర్‌టీ 8, 9, 10 తరగతి సైన్స్ పుస్తకాలు; ఇంటర్ సైన్స్ పుస్తకాలు; సైన్స్ మ్యాగజైన్స్.

**జాగ్రఫీ:** ఇందులో భారతదేశ-ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం, శీతోష్ణస్థితి, నదులు, నేలలు, నీటి పారుదల వ్యవస్థ, అడవులు, ఖనిజ వనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు, జనాభా, సరిహద్దు అంశాలు మొదలైన వాటి గురించి అభ్యర్థులు అధ్యయనం చేయాలి. వరల్డ్ జాగ్రఫీలో వివిధ మండలాలు, అక్షాంశాలు-రేఖాంశాలు, సముద్ర శాస్త్రం తదితర అంశాల నుంచి ప్రశ్నలు రావచ్చు. కాబట్టి ఈ అంశాలను ప్రిపేర్ కావడం ఉపయుక్తం.

**రిఫరెన్స్ బుక్స్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 8, 9, 10 తరగతి సోషల్ పుస్తకాలు; ఎన్‌సీఈఆర్‌టీ 8, 9, 10 తరగతి, ఇంటర్మీడియెట్ సోషల్ పుస్తకాలు, లా అండ్ పీపుల్; తెలుగు అకాడెమీ ఇంటర్ భూగోళ శాస్త్రం -ప్రాంతీయ భూగోళ శాస్త్రం; భారతదేశ, ఆంధ్రప్రదేశ్ భూగోళ శాస్త్రం; ఇండియా ఆన్ ది మూవ్; అట్లాస్ (ఏదైనా ప్రామాణికమైంది).

## ఇండియన్ హిస్టరీ:

ఇందులో భారతదేశ ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలు, జాతీయ ఉద్యమంపై ప్రశ్నలు అడుగుతారు. ప్రధానంగా వివిధ కాలాల్లోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల చరిత్రపై దృష్టి సారించాలి. ఆంధ్రప్రదేశ్ చరిత్ర గురించి సిలబస్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించకపోయినా భారతదేశ చరిత్రలో అది ఒక భాగం కాబట్టి తప్పకుండా చదవాలి. పరీక్షలో అడిగే ప్రశ్నల్లో చరిత్రతోపాటు సంస్కృతికి కూడా సముచిత ప్రాధాన్యం ఉంటుంది. ఇందులో ముఖ్యంగా 1857 నాటి సిపాయిల తిరుగుబాటు నుంచి 1947లో భారత స్వాతంత్ర్య సాధన వరకు ప్రతి అంశంపై అవగాహన ఉండాలి. రాజులు-వంశాలు- పాలన-పాల్గొన్న యుద్ధాలు-పోషించిన కవులు-రాసిన గ్రంథాలు తదితర అంశాలన్నింటిని అధ్యయనం చేయాలి.

**రిఫరెన్స్ బుక్స్:** తెలుగు అకాడెమీ పుస్తకాలు (ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలపై); అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ చరిత్ర పుస్తకాలు.

## ఇండియన్ పాలిటీ-ఎకానమీ:

భారత రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థలతోపాటు, కేంద్ర- రాష్ట్ర సంబంధాలను ప్రత్యేకంగా ప్రిపేర్ కావాలి. భారత రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగంలోని అంశాలు, ప్రాథమిక విధులు, హక్కులు, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, గవర్నర్లు, పార్లమెంటు, సుప్రీం కోర్టు, హైకోర్టులు, కాగ్, అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా-విధులు, బాధ్యతలు, నూతన రాజ్యాంగ సంస్కరణలు మొదలైనవన్నీ ఈ విభాగం కింద సిలబస్‌లో ఉంటాయి. ఎకానమీ విషయంలో భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థల తీరు, ఆర్థిక సర్వేలు-బడ్జెట్, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలు, జనాభా, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశ్నలు అడుగుతారు.

**రిఫరెన్స్ బుక్స్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 8,9,10 తరగతి సాంఘిక శాస్త్రం పుస్తకాలు; ఎన్‌సీఈఆర్‌టీ 8,9,10 తరగతి సోషల్ పుస్తకాలు; ఇంటర్మీడియెట్ పౌరశాస్త్రం, ద్వితీయ సంవత్సరం అర్థశాస్త్రం (ఎకనామిక్స్ కోసం); యోజన పత్రిక; తెలుగు అకాడెమీ పుస్తకాలు; భారత ప్రభుత్వాలు–రాజకీయాలు; అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పౌరశాస్త్ర పుస్తకాలు. ఇంగ్లిష్ మీడియం వారైతే రాజ్యాంగానికి సంబంధించి డి.డి. బసు, లక్ష్మీకాంత్ పుస్తకాలు.

## 'నెగెటివ్'తో జాగ్రత్త:

ఈ ఏడాది నుంచి కొత్తగా నెగెటివ్ మార్కింగ్‌ను ప్రవేశపెట్టారు. కాబట్టి అభ్యర్థులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు గుర్తించడం మంచిది. తెలియని ప్రశ్నలకు ఉహించి సమాధానాలు ఇవ్వడం సరికాదు. ప్రతి తప్పు సమాధానానికి 1/2 మార్కు కోత విధిస్తారు. ఉదాహరణకు ఒక అభ్యర్థి 200 ప్రశ్నల్లో 160 ప్రశ్నలకు సమాధానమిచ్చాడనుకుంటే వాటిలో 120 సరైనవి, 40 తప్పు అయితే ఆ అభ్యర్థి స్కోర్ చేసే మార్కులు 100 అవుతాయి (40 తప్పు కాబట్టి 1/2 మార్కు చొప్పున 20 మార్కులు తగ్గిస్తారు). కాబట్టి ప్రిపరేషన్ నుంచి పరీక్షలో ప్రశ్నల ఎంపిక వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తేనే విజయం లక్ష్యం చేరుకోగలరు.

SAKSHI